తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఉభయ జిల్లాలో...పలువురు డిఎస్పీల బదిలీ

-కొందరికి అదే స్థానంలో పోస్టింగ్‌లు



ప్రభాతవార్త-తిరుపతి:
రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే వేడెక్కుతున్న రాజకీయ హాట్‌టాఫిక్‌తో పోలీసుశాఖ పాలన పరమైన బదిలీల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వం భారీగా డిఎస్పీలను బదిలీ చేసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 127మంది డిఎస్పీల పోస్టింగ్‌లు, బదిలీల్లో ఉభయ జిల్లాలకు చెందిన 14మంది డిఎస్పీలకు బదిలీలు,కొందరికి యథాస్థానంలో రెగ్యులర్ పోస్టింగ్ కల్పించారు. తిరుపతి డిఎస్పీగా ఇప్పటికే అటాచ్ మెంట్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎ.సురేంద్రరెడ్డిని యథా స్థానంలో పోస్టింగ్ ఇచ్చారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ డిపి కొండయ్యను గ్రేహాండ్స్ డిఎస్పీగా బదిలీ చేశారు. తిరుపతి కమాండ్ కంట్రోల్ డిఎస్పీ ఎం.జనార్థన్‌ను తిరుపతి సిసిఎస్‌కు, ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ డిఎస్పీగా ఉన్న జి,రవికుమార్‌ను అక్కడే నియమించారు. కడపలో డిఎస్పీగా ఉన్న జి.చెంచుబాబును తిరుపతి టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. తిరుపతిలో ఎస్‌సిఎస్‌టి సెల్-1 డిఎస్పీగా ఉన్న జి.నాగసుబ్బన్నను కడప డిపిటిసికి, ఇక్కడే 2 డిఎస్పీగా ఉన్న వి.రమణ కుమార్‌ను ఎస్ఇబికి, తిరుపతి పిటిసిలో ఉన్న ఐ.రామకృష్ణను ఇంటెలిజెన్స్‌కు, చిత్తూరు డిఎస్పీ కె.శ్రీనివాసమూర్తిని అదే స్థానంలో, నగరి డిఎస్పీగా ఉన్న కె.రవి కుమార్‌ను, తిరుమల డిఎస్పీ ఎన్.భాస్కర్‌రెడ్డికి వారివారి స్థానంలో రెగ్యులర్ డిఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. తిరుపతిజిల్లా ఎస్‌బి డిఎస్పీగా ఉన్న వి.గిరిధర్‌ను అదే స్థానంలో ఉంచారు.చిత్తూరు ఎస్‌బి డిఎస్పీ వి.శ్రీనివాస్‌రెడ్డిని ఇంటెలిజెన్స్‌కు బదిలీ చేశారు. టిటిడిలో తిరుమల విజిఒగా పనిచేస్తున్న జి.బాలిరెడ్డిని తిరుపతి విజిఒగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బదిలీ అయిన డిఎస్పీలు ఈనెలాఖరు లోపు వారివారి స్థానాల్లో రిపోర్టుచేయాలని పేర్కొన్నారు.

## కైలాసగిరి కొండల్లో... మైనింగ్ మాఫీయా!

శ్రీకాళహస్తీశ్వరునికి ఇక్కడ పరిపాలించిన రాజులు కైలాసగిరుల్లో 21వేల ఎకరాల భూములను కేటాయించారు. అయితే కాల క్రమేణ పర్యవేక్షణ లోపంతో అక్రమణలకు గురైంది.1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సిపిఐ నాయకుడు ఒకరు ఈ భూములకు సంబంధించి ప్రశ్నించగా రెవెన్యూశాఖాధికారులు ఆఘమేఘాల మీద తూ తూ మంత్రంగా సర్వేలు జరిపినట్లు అందుబాటులో 5300 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అస్లేంబ్లీలో సమాధానం చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత కైలాసగిరుల చుట్లూ రూ.18కోట్లతో 21కిలో మీటర్ల సిమెంటు రోడ్డును ఏర్పాటు చేసారు. అయితే ఈ రోడ్డు నిర్మాణం 'మట్టిమాఫీయాకు వరంగా 'మారింది, నిత్యం కైలాసగిరుల్లోని రెడ్‌గ్రావెల్‌ను తవ్వేస్తూ సిరులు పండించుకుంటున్నారు. అయితే దేవస్థానం అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరించటం కొసమెరుపు.


గిరిప్రదక్షిణ మార్గంలో కొండలను తవ్వేసిన దృశ్యం

-సిరులు కురిపిస్తున్న కైలాసగిరి కొండలు రెడ్‌గ్రావెల్
- మట్టిమాఫీయాకు వరంగా మారిన రోడ్డు నిర్మాణం
-కొండలను పిండి చేస్తున్నా పట్టించుకోని దేవస్థానం అధికారులు

శ్రీకాళహస్తి,జూలై 23 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి అనుబంధంగా కైలాసగిరి పర్వత పంక్తులున్నాయి. ఆలయా నికి సమీపంలో సుమారు 21 కిలో మీటర్ల కొండలున్నాయి. ఏడాదిలో రెండు సార్లు సంక్రాంతి, శివరాత్రి సందర్బంగా 'గిరిప్రదక్షిణ' నిర్వహించటం ఆనవాయితి. ప్రస్తుతం పౌర్ణమి సందర్బంగా కూడా రాత్రి తిరుణ్ణావమలైలా గిరి ప్రదక్షిణ చేయటానికి పాలకులు ప్రణాళిక రూపొందించారు. ఈమేరకు గిరి ప్రదక్షిణ చుట్టూ రోడ్డు పక్కన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనిని గుర్తించిన పాలకులు రోడ్డును నిర్మించటంతో ఇది మట్టి మాఫీయాకు వరంగా మారింది. శ్రీకాళహస్తి పట్టణం దక్షిణాన కైలాస గిరుల్లో ఎంచక్కా 'రెడ్ గ్రావెల్' పుష్కలంగా ఉంది. ఈ అంశాన్ని గుర్తించిన మైనింగ్ మాఫీయా ప్రణాళిక సిద్ధం చేసి, పనస కోన పక్కన నుంచి రామాపురం రిజర్వాయర్ వైపుకు కొండను తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా దేవస్థానం అధికారులకు తెలియనిది కాదు, కానీ వారు నేటి పరిస్థితి దృష్ట్యా పట్టించుకోని, ఎవరిని ప్రశ్నిస్తే ఏం తంటా వస్తుందో అని మిన్నకుంటున్నారు. చూసి చూడనట్లు, తెలిసీ తెలియట్లు నటిస్తున్నారు. కొట్లు వెచ్చించి రోడ్డు నిర్మించినపుడు కైలాస గిరులను కాపాడుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. కానీ దేవస్థానం అధికారులు ఒక్క రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదాయాలు మినహాయించి మరే సమస్య కూడా పట్టదు. దీంతో దేవస్థానం అస్తులు రోజు రోజుకు హరించుకుపోతున్నాయి.
శివయ్యా ఇవి నీ ఆస్తులు కదా? కాబట్టి ' నీవే కాపాడుకో' అంటూ ఆలయాధికారులు వదలి పెట్టారు. ప్రస్తుతం గ్రావెల్ తరలించి, రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసి పట్టాలు పొంది లక్షలకు లక్షలు సంపాదించుకుంటున్నారు. మరి శ్రీకాళహస్తీశ్వ రుడే మూడో కన్ను తెరిస్తే తప్ప ఆక్రమాలు, అక్రమణలకు బ్రేక్ పడే విధంగా కనబడడంలేదు. కైలాస గిరుల్లోన్ని రెడ్ గ్రావెల్‌ను ఆక్రమార్కులు ఎక్కడికి తరలిస్తున్నారేది తెలియడం లేదు. ఇప్పటికైనా ఆలయాధికారులు, నాయకులు దీనిపై స్పందిస్తే, కైలాస గిరులు కొంత వరకైనా మిగలవు.

ఎట్టకేలకు చంద్రబాబు...
## ఇంటి నిర్మాణానికి భూమి పూజ

- కుప్పంలో అనుమతులు మంజూరు చేసిన పికెఎం ఉడా


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ డా॥కంచర్ల, పిఎస్‌మునిరత్నం తదితరులు

కుప్పం, జూలై 23 ప్రభాతవార్త:తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో సొంతింటి నిర్మాణం చేయదలచుకున్న ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు గృహ నిర్మాణంకు సంబంధించి ఎట్టకేలకు పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా) అనుమతులు మంజూరు చేసింది. దీంతో ఆదివారం శ్రావణమాసంలో మంచి ముహూర్తం కావడంతో చంద్రబాబు సొంతింటి నిర్మాణంకు ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్ తదితరులు భూమిపూజను వేదపండితుల మధ్య నిర్వహించారు. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి వద్ద గతేడాది ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సొంతింటి నిర్మాణంకు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసిన విషయం విదితమే. కొనుగోలు చేసిన స్థలంలో తొలుత ప్రహరీగోడ నిర్మించి అనుమతుల కోసం పికెఎం ఉడాకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే అనుమతుల మంజూరులో జాప్యం జరిగిన నేపథ్యంలో చంద్రబాబు కార్యదర్శి మనోహర్ అధికారులకు కోర్టు నోటీసులు సైతం జారీ చేయించారు. గత నెలలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనకు విచ్చేసిన సందర్బంగా ఇల్లు నిర్మిస్తున్న స్థలంలో సుమారు పదిశాతం మేర స్థలాన్ని పికెఎం ఉడాకు మార్టిగేజ్ (తనఖా) చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో పికెఎం ఉడా అధికారులు ఇంటి నిర్మాణంకు అనుమతులు మంజూరు చేశారు. దీంతో కుప్పంలో చంద్రబాబు సొంతింటి గృహ నిర్మాణ పనులు ఇక మొదలు కానున్నాయి.

## గోరు ముద్దపై... గ్యాస్ పోటు


గ్యాస్ పొయ్యిపై రాగిజావ తయారుచేస్తున్న దృశ్యం

కోట,జులై 23 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కోసం గోరు ముద్ద అమలవుతోంది.అదనంగా మరింత పోషకాహారం అందించాలని ఉద్దేశ్యంతో రాగి జావ అందించాలని ప్రభుత్వం నిర్ణయిచింది. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో అందించేలా ఏర్పాట్లు చేసింది. ప్రతి విద్యార్థికి 10 గ్రాముల చొప్పన రాగి పండి, మరో పది గ్రాముల బెల్లంతో జావ తయారు చేయాల్సి ఉంటుంది. అయితే ఆ జావ తయారీ వంట ఏజెన్సీ మహిళలకు కొత్త కష్టాలు తెచ్చి పెట్టింది. ప్రస్తుతం కూర గాయల ధరలు భగ్గుమంటు న్నాయి. టమాటాలైతే కొనలేని పరిస్థితే దాపురిచింది. ఈ నేపథ్యంలో గోరు చుట్టుపై రోకటి పోటులా రాగి జావ తయారీ మరింత భారంగా మారింది.రాగి జావను గ్యాస్ పొయ్యిపై తయారు చేసి విద్యార్దులకు అందించాలని అధికరులు,ఉపాధ్యాయులు నుంచి వంట ఏజెన్సీ నిర్వాఆహకులకు సూచనలు న్నాయి. రాగి జావ తయారీకీ గాను ఆయా రోజుల్లో సమారు రూ వంద విలువైన గ్యాస్ ఖర్చువుతోంది. మండలంలో 73 పాఠశాలలున్నాయి. రోజుకు రూ. 7,300 ఖర్చువుతోంది. నెలకు రూ 2.19000 అవుతోంది.ఇందుకు ప్రభుత్వం నుంచి వారికి అదనంగా ఎలాంటి పారితోషికం అందడం లేదు. పథకం ప్రారంభించి అయిదు నెలల కావస్తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం ఏటువంటి నిర్ణయం తీసుకొక పోవడంపై నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎఇఇ వివరణ:**
కోట మండలంలో రాగి జావ కావస్తున్న వంట ఎజెన్సీలకు అధనంగా సొమ్ములు ఇవ్వక పోవడం పై ప్రభాతవార్త మండల విద్యాశాఖధికారి మస్తానయ్యను వివరణ కోరగా ఇంకా ప్రభుత్వం నిధులును మంజారు చేయలేదని ఖచ్చితంగా వారికి కూడా అధనంగా డబ్బులను ఇవ్వడం జరుగుతుందన్నారు.

-మానవతాన్ని మరిచి రాబందుల్లా పిక్కుతింటున్న వైనం
-నిద్రావస్థలో అధికారులు

## అంతులేని ప్రైవేటు అంబులెన్సుల... ఆగడాలు




గూడూరు, జులై 23 ప్రభాతవార్త : గూడూరులో రెచ్చిపోయిన ప్రైవేటు అంబులెన్స్ మాఫియా మనిషి మృత దేహంపై కాసుల ఏరుకొనేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. మానవత్వాన్ని మరిచి పోయి మరీ బరితెగించి మరి రెచ్చి పోతున్నారు. జాలి, దయ, కరుణ చూపించాల్సిన ఆ సమయంలో రాబందుల్లా పీల్చుకుతింటు న్నారు. గత కొంత కాలంగా గూడూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల దోపిడికి అంతులేకుండా పోయింది. పలు సార్లు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ప్రయోజనం శూన్యంగా మారింది. దీంతో ప్రైవేటు వ్యక్తుల దోపిడి మరింత ఎక్కువైంది. అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే శవాన్ని అక్కడనుండి తరలించేందుకు వారు ఒప్పుకోరు. సరి కదా ఎవరైనా మరో వాహనాన్ని తీసుకొస్తే నానా రభస చేసి వారి పంతమే గెలిపించుకుంటారు. గూడూరు పట్టణంలోని ఇలాంటి మాఫియాలు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నా కట్టడిలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందడాన్ని గూడూరు నియోజకవర్గ ప్రజలు తప్పుబడుతున్నారు. గూడురు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవేట్ ఆంబులెన్స్ మాఫియా రెచ్చిపోతుంది. ఆత్మీయులు చనిపోయి పుట్టెడు దు:ఖంలో కుటుంబ సభ్యులు ఉంటే మృతదేహాల తరలింపునకు నిర్లక్షిణ్యంగా వేలాది రూపాయిలు వసూలు చేస్తున్నారు. శవాల మాటున కాసుల వేట కొనసాగిస్తున్నారు. గూడూరులో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు మాఫియాగా ఏర్పడి మృతదేహాల తరలింపులో దగ్గరి దూరాలకు కూడా వేలాది రూపాయిలు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా ఆగడాలకు చెక్‌పడడం లేదు. కొంత మంది హాస్పిటల్ సిబ్బంది సహకారంతో వీరు రెచ్చిపోతున్నారని విమర్శలు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో ఉచిత అంబులెన్స్‌లుచెడిపోవడం అందుబాటులో లేకపోవడం వీరికి కలిసి వస్తోంది. మృతుల కుటుంబ సభ్యులు తప్పనిసరి పరిస్థితులలో వీరిని ఆశ్రయిస్తుండడంతో దగ్గరి దూరానికి కూడా వేలాది రూపాయిలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. గూడూరు ప్రభుత్వ ఆసుపత్రుల బయట అంబులెన్స్‌లు నిలిపిలోపల బేరసారాలు సాగిస్తున్నారు. మృతదేహాలను తీసుకెళ్లాలంటే మృతదేహాల బాధితులకు ఇక అక్కడి నుండి రోగులు, వారి సహాయకుల బాధలు మొదలౌతాయి. హాస్పిటల్ ఆంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో వారు ప్రైవేట్ అంబులెన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. దగ్గరి దూరాలకు కూడా వేలాది రూపాయిలు ఇవ్వాలని ప్రవేట్ అంబులెన్స్ డ్రైవర్లు డిమాండ్ చేస్తుండగా వారు అడిగినంత ఇచ్చుకోకతప్పడం లేదు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గం నుండి వచ్చిన రోగులు, వారి సహాయకులను టార్గెట్ చేసి నిలువు దోపిడికి పాల్పడుతున్నారు. ఈ అంబులెన్స్ దోపిడిని అధికారులు నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

రెడ్ శాండిల్ కేసుల పురోగతిపై...
## జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులలో సమీక్ష




తిరుపతి క్రైం, జులై 23 ప్రభాతవార్త : రెడ్ శాండిల్ కేసులపై శ్రద్ధ తీసుకోవాలని దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండటానికి వీలు లేదని త్వరతిగతిగా సార్జ్ షిట్ వేసి పరిష్కరించాలని అధికారులకు జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి ఆదేశించారు. తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఎస్ఐ ఆపై స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి రెడ్ శాండిల్ కేసులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పెండింగులో ఉన్న రెడ్ శాండిల్ కేసులు దీర్ఘకాలంగా పెండింగులో ఉండటానికి గల కారణాలపై ఆరా తీశారు. పెండింగు లేకుండా ఎలా అమలు పరచాలో తగు సూచనలు, సలహాలపై దిశానిర్దేశం చేసారు. జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ కాన్ఫిరెన్స్ హాల్ నుండీ జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి, సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన వెంకట్రావు పాల్గొన్నారు. ఎస్ఐ ఆపై స్థాయి అధికారులు ఆయా పోలీసు స్టేషన్లు, కార్యాలయాల నుండి పాల్గొన్నారు.

### 30న నారాయణగిరి పాదాలకు...ఛత్రస్థాపనం

తిరుమల,జులై 23 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలగిరుల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి తొలుత కాలుమోపిన సందర్బంగా పాదాలకు ఛత్రస్థాపనం చేపడతారు. ప్రతి ఏడాది శ్రావణ శుద్ధ ద్వాదశిరోజు ఈ కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహిస్తారు. సాధారణంగా శ్రావణమాసంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండటంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. గాలుల నుంచి ఉపశమనం కోసం వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. కొన్ని వందల సంవత్సరాల క్రిందట నుంచి శ్రీవారి పాదాలకు తిరుమంజనానికి ఆలయంలోని బంగారుబావినుండి తీర్థాన్ని తీసుకుని ఆలయ అర్చకులు ఆ రోజు నారాయణగిరికి చేరుకుంటారు. అక్కడ మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా వేదోక్తంగా శ్రీవారి పాదాలకు ప్రత్యేక అభిషేకాలు చేసి అనంతరం ఛత్రస్థాపన చేస్తారు.

### పోలీసు స్టేషన్ మరుగు దొడ్డిలో శవం!

పుత్తూరు, జులై 23 ప్రభాతవార్త : పుత్తూరు పోలీసు స్టేషన్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్డిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం మేరకు... స్టేషన్ ఆవరణలో ఫిర్యాదుదారులు, సందర్శకుల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వున్నారు. ఇందులో నుంచి దుర్వాసన రావడంతో పోలీసులు గుర్తించి మరుగుదొడ్డిని పరిశీలించారు. లోపల గడియ పెట్టి ఉండటంతో పగలగొట్టి చూడగా, సుమారు 45 ఏళ్ళ వయసు వున్న ఒక వ్యక్తి మృతి చెంది ఉండడం కనిపించింది. పుత్తూరు పోలీసుల సమాచారంతో తహశీల్దార్ పరమేశ్వర్ శవానికి పంచనామా నిర్వహించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు, మృతికి గల కారణాలు తెలియాల్సిందని, దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తుది సవరణతో...
## తిరుపతి రోడ్లకు స్వామి సేవకుల పేర్లు

తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి

ఎంతో సేవ చేసిన పల్లవి రాణి సామవాయి


సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన

తిరుపతి కార్పొరేషన్, జులై 23 ప్రభాతవార్త : తిరుపతిలో ఏర్పడిన నూతన రహదారులకు, ఆధునికరించిన రోడ్లకు వెంకటేశ్వర స్వామి వారికి సేవలందించిన మహానుభావుల పేర్లను పెట్టడం జరుగుతుందని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్‌కార్పొరేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్ వరల్డ్ రోడ్డుకు తిరుమల నంబి మార్గముగా నామకరణం చేసి నూతనంగా నిర్మించిన రహదారిని, అదే విధంగా సంజయ్ గాంధీ కాలనీలో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్లను ఆదివారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్ర నారాయణలు ప్రారంభించారు. తిరుమల నంబి మార్గాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నగరం అధునాతనమైన రహదారులతో అలరారుతున్నదని, ప్రజా ప్రతినిధులుగా మేమందరం అధికారులను సమన్వయం చేసుకుని తిరుపతిలోని ప్రజల యొక్క ప్రాథమిక అవసరాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాల రూపంలో ఎనలేని విధంగా ముఖ్యమంత్రి చేస్తుంటే, ఆయన తిరుపతి అభివృద్ధికి అధునాతన రహదారుల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మంచి రోడ్లను నిర్మించడమే కాకుండా, ఆ రోడ్లకి మంచి పేర్లను పెట్టడం జరుగుతున్నదన్నారు. తిరుమల స్వామి వారికి అనన్య సేవలు అందించిన మహానుభావుల పేర్లు కాలగర్భంలో కలిసిపోకూడదనే ఆలోచనతో, నిరంతరం ఆ మహానుభావుల నామాలు ధ్వనిస్తూ ఉండాలని గతంలో కొన్ని రోడ్లకు వెంకటేశ్వర స్వామికి పేరుతో ఒక రోడ్డును, అలాగే వెంకటేశ్వర స్వామికి తొలి మండపం నిర్మాణాన్ని చేపట్టినటు వంటి తొండమాన్ చక్రవర్తి పేరుతో ఒక రోడ్డును నిర్మించడం జరిగిందని, నేడు గ్రౌండ్ వరల్డ్ రోడ్డుగా ఉన్నటువంటి ఈ రహదారికి రామానుజాచార్యుల మేనమామ, వెంకటేశ్వర స్వామి గుడిలో ఎనలేనటువంటి సేవలు చేసిన తిరుపతి నంబి వారి పేరును పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ 50వ డివిజన్‌లో ఒక కోటి ఇరవై ఐదు లక్షలతో నిర్మించిన గ్రాండ్ వరల్డ్ రోడ్డుకు తిరుమల నంబి రహదారిగా ప్రారంభించడం జరిగిందని అదే విధంగా 8వ డివిజన్ సంజీవ్ గాంధీ కాలనీలో 24 లక్షలతోనిర్మించిన సిసి రోడ్డును కాలువలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రారంభించిన నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మేయర్ శిరీష, కమిషనర్‌హరిత తెలియజేసారు. నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ సరైన రహదారులు వుంటేనే ఊరు అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతోనే మాస్టర్ ప్లాన్ రోడ్లను తోసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, 50వ డివిజన్ కార్పొరేటర్ బొకం అనీల్ కుమార్, కార్పొరేటర్లు ఆధం రాధాకృష్ణా రెడ్డి, కేతం జానకి, రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, హనుమంత నాయక్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి, ఎస్ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, కాంట్రాక్టర్ సుభగిరి, నాయకులు ఆధం సుధాకర్ రెడ్డి, పాముల రమేష్ రెడ్డి, రఫీ, గపూర్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ బాటలో సర్పంచలు!



కోట,జులై 23 ప్రభాతవార్త : గ్రామ పాలన సమస్యల వలయంలో చిక్కుకుంది. పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. నిధుల లేమితో సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మారారు.కేంద్రం ఇచ్చిన నిధులను సైతం రాష్ట్రం ఇతర అవసరాలకు మళ్లించి పంచాయతీ గల్లా పెట్టెను ఖాళీ చేసింది. నిధులకు సర్పంచులందరూ ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేసినా ఫలితం లేకపోయింది. గ్రామాభివృద్ధి, సర్పంచుల విధుల, నిధులు పై రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఛలో ఢీల్లీ కార్యక్రమానికి సర్పం చులు పిలుపు నిచ్చారు. చావో.. రేవో.. తేల్చుకునేందుకు పంచాయతీల ప్రథమ పౌరులు సిద్ధమవుతున్నారు. 2021 ఏప్రిల్ నుంచి సర్పంచులు బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వారు పడుతున్న బాధలు వర్ణణీతం. నిధుల్లేక గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని దౌర్భాగ్యస్దితిలో కొట్టు మిట్టుతున్నారు. తమ నిధులు, విధులు సాధించుకునేందుకు రెండేళ్లపాటు ఎదురు చూసిన వారంతా రాష్ట్ర ప్రబుత్వంతో అమీతుమీ తేల్చుకునేందుకు ఉద్యమబాట పట్టారు. ఇప్పటికే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసిన సర్పంచులు ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో తమ గోడు వినిపించేందుకు ఛలో ఢీల్లీ కార్యమ్రాన్ని ఆగస్టు మొదటి వారంలో చేపట్టనున్నారు.అందులో భాగంగానే గత వారం పంచాయతీల్లో దొంగలు పడ్డారు.. అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున్న అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.

**అస్తవ్యస్తంగా పల్లె పాలన:**
నిధుల లేమితో పల్లెపాలన అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లోని కాలువల్లో మురుగు తీయాలన్నా, బ్లీచింగ్ జల్లాలన్నా, చెత్త నిల్లలు తొలగించాలన్నా, ఫాగింగ్ చేయాలన్నా, గ్రామ పంచాయతీ ఖాతాల్లో నిధుల్లేవు. కొన్ని గ్రామలైతే వీధి దీపాలను సైతం మరమ్మతులు చేయించుకోలేని దుస్థితిలో ఉన్నాయి. పంచాయతీల్లో అత్యవసరమైన పనులు చేయడానికి కూడా చిల్లిగవ్వ లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలసిన మున్సిపల్ వైస్ ఛైర్మన్

కుప్పంరూరల్, జులై 23 ప్రభాతవార్త :



రాష్ట్ర అటవీ,గనులు శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని కుప్పం మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, వెందుగంపల్లి సర్పంచ్ ధర్మాచారి మర్యాదపూర్వకంగా తిరుపతిలో కలిశారు. ఈసందర్భంగా సర్పంచ్ ధర్మాచారి తాను కుప్పంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశం కు రావాలని మంత్రి పెద్దిరెడ్డిని ఆహ్వానించారు.

## ఇంటర్నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో కుప్పం యువకుడికి రజతం



కుప్పంరూరల్, జులై 23 ప్రభాతవార్త :

కుప్పంకు చెందిన మణి అనే యువకుడు బెంగళూరులో జరిగిన ఇంటర్నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో రజత పతకం సాధించాడు. స్థానిక అవెంజర్స్ ఫిట్‌నెస్ క్లబ్‌లో శిక్షణ పొందిన మణి బెంగళూరు కోరమంగళలో జరిగిన పోటీల్లో మిస్టర్ ఇండియాగా నిలిచి రజత పతకం సాధించాడు. పలువురు స్థానికులు ఈసందర్భంగా మణిని అభినందించారు.

## ఘనంగా చంద్రమౌళి జయంతి వేడుకలు

శాంతిపురం, జులై 23 ప్రభాతవార్త :

కుప్పం నియోజకవర్గ వైకాపా మాజీ ఇన్‌చార్జ్ దివంగత డా॥ చంద్రమౌళి జయంతి వేడుకలను శాంతిపురంలో వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం చంద్రమౌళి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, మండల కన్వీనర్ దండపాణి, మాజీ రెస్కోఛైర్మన్ చక్రపాణిరెడ్డి, కోఆప్షన్ పట్టాభి, భాస్కర్‌రెడ్డి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తరపున ఆర్థికసాయం

శాంతిపురం, జులై 23 ప్రభాతవార్త :



మండలంలోని చీమనపల్లి గ్రామంలో బూత్ కన్వీనర్ గంగాధరం చెల్లి ఆదివారం మృతి చెందారు. ఈమె మృతి పట్ల తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. చంద్రబాబు తరపున అంత్యక్రియల కోసం పదివేల రూపా యలను మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అందించారు. కార్య క్రమంలో నేతలు విశ్వనాథనాయుడు, ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్, రమేష్, గిరి పాల్గొన్నారు.

## పంటపొలాలపై ఏనుగుల స్వైర విహారం

వి.కోట, జులై 23 ప్రభాతవార్త :



మండలంలోని నాయకనేరి అటవీ ప్రాంత పరిధిలో ఏనుగుల గుంపు రెండు రోజులుగా స్వైర విహారం చేసింది. తమిళనాడు ప్రాంతం నుంచి వచ్చిన 14 ఏనుగుల గుంపు నాయకనేరి అటవీ ప్రాంతంలో ప్రవే శించాయి. మద్దిమాకులపల్లిలో రైతు నాగభూషణంకు చెందిన రెండు ఎకరాల్లో సాగులో ఉన్న అరటితోటను ధ్వంసం చేశాయి. దీంతో దాదాపు ఐదు లక్షల మేర నష్టం కలిగినట్లు రైతు వాపోయాడు. ఏనుగులు పంటలను ధ్వంసం చేస్తున్నా అటవీ అధికారులు పట్టిం చుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. చేతికొచ్చిన పంటలు కోల్పోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఏనుగుల దాడుల నివారణకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## రామకుప్పం ఎస్సైగా శ్రీనివాస్ నియామకం



రామకుప్పం, జులై 23 ప్రభాతవార్త :

రామకుప్పం నూతన ఎస్సైగా శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం రొంపిచెర్ల ఎస్సైగా పనిచేస్తున్నారు. రామకుప్పం ఎస్సైగా పనిచేస్తున్న కృష్ణయ్యను రొంపిచెర్లకు బదిలీ చేశారు. నూతన ఎస్సై రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారని తెలిసింది.

## కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

కాణిపాకం, జులై 23 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అలయంలో ఆదివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం నుండి భక్తులు ఆలయ దర్శనార్థం పెద్దఎత్తున తరలివస్తున్నారు.అలాగే వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆదివారం కూడా ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పాటు అలాగే తిరుమల వెళ్ళే భక్తజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ కొనసాగుతోంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

## హేమసుందర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

వెదురుకుప్పం, జులై 23 ప్రభాతవార్త :



రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డికి శ్రీ విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ వారు ఆదివారం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సదస్సులో పారిశ్రామిక రంగంలో మరియు యువతకు ఉపాధి కల్పనలో హేమశేఖర్ రెడ్డి కృషి, సేవలను గుర్తించి విశ్వ విజ్ఞాన సంస్థ హైదరాబాదు వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీవేణుగోపాల దీక్షితుల వారి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హేమసుందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందన్నారు. డాక్టరేట్‌తో సమాజంపట్ల తన బాధ్యత మరింత పెరిగిందని, వీలైనంత వరకు సమాజ సేవకు అంకిత భావంతో కృషి చేస్తానని చెప్పారు. ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేయడం పై పలువురు వైసీపీ కార్యకర్తలు, నాయకులు అభినందనలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు లక్ష మెజార్టీ ధ్యేయంగా పనిచేయాలి



కుప్పం,జులై 23 ప్రభాతవార్త :

కుప్పంలో ఈసారి తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు లక్ష మెజార్టీ ఓట్ల సాధనే ధ్యేయ ంగా తెలుగుయువత విభాగం పనిచేయాలని మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, తెలుగుయువత రాష్ట్ర నేత చెక్కునత్తం మణి సూచించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ యూత్ అధ్యక్షుడు బాలు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు జనంలో తీసుకెళ్లాలని అలాగే కుప్పానికి గతంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ముమ్మందు యువత తరపున చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో నేతలు డా॥ వెంకటేష్, ప్రతాప్‌కుమార్, మంజునాథ్, పార్థసారథి, సతీష్, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, వేలు, నబీ ఉల్లా, రాజే ంద్ర, అప్పు, మునెప్ప పాల్గొన్నారు.

## నేటి నుంచి కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

కుప్పం, జులై 23 ప్రభాతవార్త :



రాష్ట్ర అటవీ,గనులు, విద్యుత్ శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమ,మంగళ,బుధ వారాల్లో కుప్పం గ్రామీణ మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్సీ భరత్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, ఎంపిపి అశ్విని తెలిపారు. సోమవారం దాసేగానూరు, కంగుంది, నాయనూరు, చందం, నూలుకుంట, కొత్తపల్లి, గరిగచీనేపల్లి, పిబి నత్తం గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మూడు రోజులపాటు మొత్తం 29 పంచాయతీల్లో మంత్రి పర్యటిస్తారన్నారు. మంత్రి పర్యటనను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పెండింగ్‌లోని పాత కేసులకు సత్వర పరిష్కారం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావు

చిత్తూరు, జులై 23 ప్రభాతవార్త:



ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో వున్న పాత కేసులను త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు పేర్కొన్నారు. జడ్పీ సమావేశభవనంలో ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన జిల్లా జ్యుడిషియల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో వున్న పాత కేసులను పరిష్కరించడానికి తీసుకోవాల్సిన అంశాలకు సంబంధించి ప్రిన్సిపల్, జిల్లా అండ్ సెషన్స్ జడ్జిలు, అదనపు జిల్లా సెషన్స్ జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావు సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో వున్న పాత కేసులను త్వరితంగా పూర్తి చేయడానికి సంబంధిత న్యాయమూర్తులు, న్యాయవాదులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు, పీలేరు, పలమనేరు, పుంగనూరు, మదనపల్లి కోర్టుల ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జిలు, అదనపు జిల్లా సెషన్స్ జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ కోర్టు జడ్జిలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పాలసముద్రం, జులై 23 ప్రభాతవార్త:



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకొంటామని ఎస్ఐ ప్రసాద్ పేర్కొన్నారు. బలిజకండ్రిగ సమీపంలో ఆదివారం ఎస్ఐ ప్రసాద్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి వాహనం నడుపాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్, వాహన రిజిస్ట్రేషన్ ధృవీకరణ పత్రాలు కలిగి వుండాలని స్పష్టం చేశారు. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడితే కేసు నమోదు చేస్తామన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు ఎస్ఐ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ చక్రవర్తి, హెడ్ కానిస్టేబుల్ జానకిరామన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ స్పందన

చిత్తూరు, జులై 23 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీ రిశాంత్‌రెడ్డి చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 11 గంటలకు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రజలు ఎవరైనా తమ సమస్యలను ఎస్పీ రిశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవచ్చును.

## నేడు పట్టుబడిన వాహనాలు వేలం.



పెద్దపంజాణి జులై23 ప్రభాతవార్త :

పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధనేరాలలో పట్టుబడిన 7ద్విచక్ర వాహనాలను సోమవారం చిత్తూరు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిడెంట్ వారి ఆధ్వర్యంలో ఉదయం 10.30గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బహిరంగం వేలం వేస్తున్నట్లు ఎస్సై టి.శ్రీనివాసులు తెలిపారు.ఆసక్తిగలవారు ఉదయం 10గంటల లోపల 2వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పేరు నమోదుచేసుకుని వేలంలో పాల్గొనాలని తెలిపారు.అలాగే వేలంలో వాహనాలు దక్కించుకున్నవారు జీఎస్‌టితో సహా వాహనాల బుసుమును అప్పటికప్పుడు చెల్లించి వాహనాలను సొంతం చేసుకోవచ్చని తెలిపారు.వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఈనెల 25న విద్యాసంస్థలు బంద్ : టీఎన్ఎస్ఎఫ్

వెంకటగిరి, జులై 23 ప్రభాతవార్త:



విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా విద్యాసంస్థలు బంద్‌కి పిలుపునివ్వడం జరిగింది. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదిన బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, అనేక రూపాయలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు. అధికారంలోకి రాకముందు సీఎం జగన్మోహన్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన తరఉవాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో టీడీపీ ప్రభుత్వం ఉచితంగా మెటిరియల్స్ ఇచ్చే వారని, కానీ ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 25వ తేదిన జరుగుతున్న బంద్‌ను జయప్రదం చేయాలని విద్యాసంస్థ యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ప్రతినిధి హేమంత్ చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి సుకుమార్, నియోజకవర్గ అధ్యక్షులు శివతేజయాదవ్ మరియు టీఎన్ఎస్ఎఫ్ టౌన్ కమిటటీ అధ్యక్షుడు పకీరుగారి నాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేనాడు దర్గా హుండీ లెక్కింపు

తడ, జులై 23 ప్రభాతవార్త :

తడ మండలం వేనాడు దీవిలోని ఖాదర్‌వలి దర్గా హుండీ లెక్కింపు సోమవారం జరుపుతున్నట్లు ఎంపిడిఓ అమోస్‌బాబు తెలిపారు. మండలంలోని సచివాలయ సిబ్బందిని ఇందుకోసం వినియోగిస్తున్నామన్నారు. అధికారులు పోలీసు బందోబస్తుతో ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనల కారణంగా వేనాడు దర్గాలో హుండీల లెక్కింపును అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తున్నారు.

## గ్రామాల్లో భగవద్గీతపై అవగాహన కల్పించాలి

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జులై 23 ప్రభాతవార్త



వాడ వాడల్లో భగవద్గీతపై ప్రజలకు అవగాహన కలగాలనిత్రైత సిద్దాంత భగవద్గీత ప్రచార కమిటి పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని పల్లం పేట, ఈంద్రపల్లి, ఈశ్వరపల్లి గ్రామాల్లో భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు అని వివరించారు. నేడుమానవ జీవిత విధానాలకు భగవద్గీత దిక్సూచిగా ఉందన్నారు. గురువుకు సంబంధించి గ్రామాల్లో వివరిస్తూ ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని అంతేకాక అవగాహన కల్గి ఉండాలన్నారు.ఆది మాధ్యాంత రహితుడైన పరమాత్మ అని భూమిపై భగవంతుడు శ్రీకృష్ణుడు అన్నారు. ఆషాఢ మాసంలోచంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలర గురు పౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని జగద్గురువుగా భావించి గురు పూజ చేయ్యాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో కమిటి అధ్యక్షుడు చింతసుబ్రమణ్యం, మధుకిరణ్, సురేష్ యాదవ్, లీలకృష్ణా,శ్రీనివాసులు,సుధ, అమరావతి, జయసుధ, వెంకటరత్నం, వెంకటలక్ష్మీ, రాజేష్‌యాదవ్‌లుపాలొన్నారు.

## అనుమానస్పద రీతిలో వృద్ధురాలు మృతి!

**తిరుపతి క్రైం, జులై 23 ప్రభాతవార్త :** అనుమానస్పదస్థితిలో వృద్ధురాలు మృతి చెందింది. తిరుపతి రూరల్ ఎస్ఐ పూర్వ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లలితమ్మ (74) తిరుపతి రూరల్ శ్రీనివాసపురంలో నివాసం ఉంటుంది. కొన్ని రోజులు క్రితం నుంచి అనారోగ్యంతో చికిత్స పొందుతుంది. శనివారం రాత్రి ఇంటి వద్ద పడింది. తన కుమారుడు మంచం మీద పడుకోపెట్టాడు. కాసేపటికి ఎక్కులు పెట్టుకుంటూ వృద్దురాలు మృతి చెందింది. అయితే కుటుంబ సభ్యులు ఎలా మృతి చెందిందనే కోణంపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని రుయా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

– ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

వెంకటగిరి, జులై 23 ప్రభాతవార్త:



మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై జరిగిన అనాగరిక చర్యతో దేశంలో 140 కోట్ల మంది ప్రజలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిం దని ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు గద్దల మునయ్య తెలిపారు. ఇటువంటి చర్యలను సభ్యసమాజం వ్యతిరేకించాలని కోరారు. ఆదివాసి తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారాలకు పాల్పడిన సంఘటన చాలా దారుణమని, సంఘటన జరిగి నెలలు కావస్తున్నా చర్యలు తీసుకోకపోవడం అంటే ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం యొక్క వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు నక్క చిరంజీవి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల్లో జోష్ నింపిన సీఎం సభ

వెంకటగిరి, జులై 23, ప్రభాతవార్త:



సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరి పర్యటనకు భారీగా జనం రావడంతో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోష్ నింపింది. వైసీపీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గం సీఎం సభ కార్యక్రమానికి భారీగా జన సమీకరణ చేయడంలో సఫలీకృతులయ్యారు. ఆయన ముందస్తు ప్రణాళికతో సీఎం సభను విజయవంతం చేశారు. కని వినీ ఎరుగని రీతిలో ప్రజలు సీఎం సభకు తరలివచ్చారు. సీఎం సభ వెంకటగిరిలో నిర్వహిస్తున్నట్లు రామ్‌కుమార్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేయడం వలన సీఎం జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో జాతరను పిలిపించే విధంగా ప్రజలు వచ్చారు. వెంకటగిరిలో పోలేరమ్మ జాతరకు ప్రతి సంవత్సరం భక్తులతో పట్టణం నిండే విధంగా వస్తుంటారు. సీఎం సభకు కూడా ప్రజలు జాతరను తలపించే విధంగా వచ్చారు. సీఎం సభ వైసీపీ నేతల్లో జోష్ నింపింది.

## వాన కురిసె.. అన్నదాత మెరిసె!

కోట,జులై 23 ప్రభాతవార్త :

కోట మండలంలో గత రెండు రోజులగా వర్షం కుస్తుంది. పంటల సాగు గాడిన పడుతోంది. విత్తనాలు విత్తినా అదనుకు వర్షాలు లేక ఆందోళనకు గురైన అన్నదాతలకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఊరటనిస్తున్నాయి. ఇటివలవల వేసిన వరి నాట్లుకు ఈ వర్షం ఏంతో మేలు చేసింది.పంటలకు జీవం రావడంతో కర్షకులు మురిసిపోతున్నారు. మొన్నటి వరకు ఉష్ణోగ్రతలతో అల్లాడిన రైతులు నేడు వర్షలతో సంబరిపడిపోతున్నారు. తాజా వర్షాలు తో వ్యవసాయ పనులు జోరుందుకున్నాయి.మండలంలో ఇప్పటికి బోర్ల కింది వరి పంట సాగు చేస్తున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు నాటినా ఆతర్వాత వర్షాలు కురవక పొవడంతో రైతులు ఆందోళన చెందారు.రెండు రోజులగా కురుస్తున్న తెలికపాటి వర్షంకు పంటలకు జీవమెచ్చింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

సూళ్లూరుపేట, జులై 23 ప్రభాతవార్త :

సూళ్లూరుపేటలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ వారి సహకారంతో ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కోగిలి జయరామిరెడ్డి ఛారిటబుల్ సొసైటీ వారి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతికి చెందిన శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం ఈ శిబిరంలో రోగులను పరీక్షించారు. 230 మంది రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా, వారిలో 70 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట, షార్ వారి సహకారంతో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసే ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరాన్ని డాక్టర్ పరమేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆదిశేషారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి, ప్రాజెక్టు ఛైర్మన్ వసుంధర, కోగిలి జయరామిరెడ్డి సొసైటీకి చెందిన కోగిలి సురేష్‌రెడ్డి, కాళంగి ప్రభాకర్, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రాజేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై శాంతి ప్రార్ధనలు

కోట,జులై 23 ప్రభాతవార్త :



మణిపూర్‌లో చోటు చేసుకుంటున్న దారుణాలపై కోట మండలం విద్యానగర్‌లోని హోలీఫ్రైయర్ చర్చిలో ఆదివారం బిషప్ రె.వ,డాక్టర్, ఎం.జె.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శాంతి ప్రార్ధనాలు చేశారు. ఈ సందర్భంగా బిషప్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం అన్ని మతాల సమ్మేళనం ఐక్యత తో కలిసి సర్వమత సమ్మేళనంగా జీవించే దేశం మన భారత దేశమని ఆయన పేర్కొన్నారు. మణిపూర్‌లో శాంతి నెల్కొల్పాలని మహిళాలు ఆదివాసీల పై దాడులు అరికట్టాలని ఆయన కోరారు. హింసా కాండలో మృతి చెందిన వారికి నివాళి అర్పించారు. మణిపూర్ లో క్రైస్తవుల కొరకు గూడూరు డివిజన్ వ్యాప్తంగా శాంతి ప్రార్ధనలు చేయాలని ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు.అక్కడి బాధిత కుటుంబాలను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## గున్నం సేవా ట్రస్ట్ పేదల పాలిట సంజీవని

గున్నం సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు

ఓజిలి, జులై 23, ప్రభాతవార్త



సంపాదనలో కొంత ఖర్చు చేసి పేదలకు సహాయపడాలన్నదే గున్నం సేవా ట్రస్ట్ లక్ష్యంగా ముందుకు సాగుతూ పేదల పాలిట సంజీవనిగా మారుతుంది. లక్షలాది రూపాయిలు ఖర్చు చేసి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ ప్రార్ధించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని ఎంచుకుని గ్రామాల్లో పేదలకు గ్రామంలో మౌలిక వసతులైన వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, మంచి నీరు, వాటర్ ప్లాంట్‌లు స్కూల్ పిల్లలకు బస్సు సౌకర్యం, త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్‌లు, దేవాలయాలు, దేవాలయాలకు విరాళాలు, ఆలయ విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సాయం, చిలమానుచేను, ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌కు దాదాపు 30 లక్షలు, ఆరిమేనిపాడు ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌కు దాదాపు12 లక్షలు పేద విద్యార్థులు చదువుకొనుటకు లక్షలాది రూపాయిలు ఆర్థిక సాయం అందించి గున్నం సేవా ట్రస్ట్ సేవలు ఎల్లలుదాటుతున్నాయి. ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నం సేవా ట్రస్ట్ ఛైర్మన్ గున్నం రెడ్డి రాధారెడ్డి, గున్నంరెడ్డి మధుసూధన్ రెడ్డి దంపతులు సేవా కార్యక్రమాలను ట్రస్ట్ ద్వారా విస్తరిస్తూ ప్రజలకు పేద విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఉన్న ఊరు కన్నతల్లిగా భావించి ఇతర రాష్ట్రాలలో వ్యాపారరీత్య స్థిరపడినప్పటికీ ఉన్న ఊరిపై మమకారంతో పేదలకు గున్నం సేవ ట్రస్టు ద్వారా ఏదో సేవ చేయాలని గున్నం సేవ ట్రస్ట్ ఏర్పాటు చేసి ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తమ సమస్యలను తెలుపుకుంటే ఆ గ్రామంలో ప్రజలకి ఏ అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి దేవాలయాలు కట్టించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, దానధర్మాలు చేస్తున్నారు. గున్నం సేవా ట్రస్ట్ ద్వారా సేవలను మంత్రులు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, గున్నం సేవ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడుతూ మున్ముందు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పేదలకు భరోసా ఇస్తూ ఆర్థిక సాయం కల్పిస్తూ, ఆపదలో మేమున్నామని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మండలంలో పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారిని ఆశ్రయిస్తే వెంటనే వారు స్పందిస్తూ వారికి ఆర్థిక సహాయం అందజేస్తూ పేద ప్రజల మన్నలు పొందుతున్నారు.

## ధ్యానం ద్వారా జ్ఞానం, జ్ఞానం ద్వారా ముక్తి

–సీనియర్ పిరమిడ్ మాస్టర్ మిట్టా మనోహర్

తవణంపల్లె, జులై 23 ప్రభాతవార్త:

ధ్యానం ద్వారా జ్ఞానం, జ్ఞానం ద్వారా ముక్తి లభిస్తుందని సీనియర్ పిరమిడ్ మాస్టర్ మిట్టా మనోహర్ అన్నారు. మండలంలోని అరగొండ–చిత్తూరు రహదారిలోని సిద్దంపల్లె వద్ద వెలసిన శ్రీవిఘ్నేశ్వర పిరమిడ్ శక్తి క్షేత్రం నందు చిత్తూరు జిల్లా పిరమిడ్ సొసైటీ మరియు గ్లోబల్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆత్మజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న సీనియర్ పిరమిడ్ మాస్టర్ మిట్టా మనోహర్ మాట్లాడుతూ ధ్యాన సాధన ద్వారా పొందే ఫలితం కన్నా ధ్యాన ప్రచారం ద్వారా ఎక్కువ ఫలితం పొందవచ్చానన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ఊహించనంత ఫలితం పొందవచ్చునన్నారు. కావున ప్రతి ఒక్కరూ ధ్యాన సాధన, ధ్యాన ప్రచారం, సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎంత ఖర్చు పెట్టినా దొరకని ఆరోగాన్ని ధ్యానం ద్వారా పొందవచ్చానన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాలకృష్ణమూర్తి, కన్వీనర్ రాధికా గోపాలకృష్ణమూర్తి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి : ఎంఎల్ఏ

తొట్టంబేడు, జూలై 23 ప్రభాతవార్త :



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు బియ్యపుమధుసూధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఆయన పర్యటించారు. ముందుగా ఈసందర్భంగా ఎంపిపి ఉన్నంనిర్మల, మండల కన్వీనర్ వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు, సర్పంచ్ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రయ్యలు స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఏ ఇంటింటికి వెళ్ళి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్దిదారులకు వెంటనే ఈపథకాలు అందేందుకు జగనన్న సురక్ష పథకాన్ని సిఎం ప్రవేశపెట్టారని దీన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకోసం నిరంతరం తాను, తన కుమార్తె అందుబాటులో ఉంటానన్నారు. మహిళలు పెద్దఎత్తున ఎంఎల్ఏకు హారతులిస్తూ స్వాగతం పలికి తమ సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు కన్నలిభాస్కర్‌రెడ్డి, రవీందర్‌నాయుడు, భాస్కర్, రాజప్రకాష్, మహబూబ్‌బాషా, షబ్బీర్, చందమామలకోటయ్య, వెంకటేష్, గోవిందస్వామి, రమేష్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, ఎంపిడిఓ సురేష్‌బాబు, ఇఓపిఆర్‌డి తరుణాక్షరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గిరిజన పిల్లలకు బట్టలు పంపిణీ

శ్రీకాళహస్తి రూరల్, జూలై 23 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మండలం రామాపురం, రామలింగాపురం, భైరవ ఎస్‌టి కాలనీ లోని గిరిజన పిల్లలకు ఆదివారం యువనేస్తం సారధ్యంలో కొత్త బట్టలను అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు మదురాంతకం మునిశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గం లోని గిరిజన కాలనీల్లో పిల్లలకు సాయంత్రం పూట బడులు నిర్వహించి వారికి అక్షరాలు నేర్పుతున్నారు. వారిని ప్రోత్సహించుటకు స్టడీ మెటీరియల్‌తో పాటు యూనిఫారాలు అందిస్తున్నారు. గిరిజనుల చదువులకు ప్రతి ఒక్కరు సహకరించాలనివారిని చైతన్యవంతుల్ని చేయాలని మునిశేఖర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల కోఆర్డినేటర్ నాగమణి, వాలంటీర్లు వెంకటేష్, హేమలత హాజరయ్యారు.

## శ్రీకాళహస్తీశ్వరునిసేవలో కర్నాటక చీఫ్ విప్

శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కర్నాటకకు చెందిన జే వర్గ నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రభుత్వ చీఫ్ విప్ అజయ్ ధరమ్ సింగ్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ పర్యవేక్షణలో పట్టణయువమోర్చా అధ్యక్షుడు భరత్‌కుమార్‌నాయుడు, కటికం చందూ రాయల్ సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. బిజెపి నాయకులు కనపర్తి శ్రీధర్‌రాయల్, గాలి రమేష్‌నాయుడు తదితరులు ఎపాల్గొన్నారు.

## శివయ్య సేవలో అతిథులు

శ్రీకాళహస్తి, జజూలై 23 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయంను ఆదివారం పలువురు ప్రముఖులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మెన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబలు విచ్చేసారు. కాగా ఆలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కే.జే టాకర్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. స్వామి అమ్మవార్ల దర్శనం తరువాత వారికి మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో అర్చకులు శేష వస్త్రాలను అందించారు. ఏర్పాట్లును ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, పిఆర్ఓ వెంకటస్వామి పర్యవేక్షించారు.

## మాతమ్మ జాతరలో బొల్లినేని

శ్రీకాళహస్తిరూరల్, జూలై 23 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మండలంలోని వేలవేడు అరుంధతి వాడలో ఆదివారం మాతమ్మజాతర నిర్వహించారు. గ్రామస్తుల పిలుపు మేరకుజేకే స్టీల్స్ అధినేత, మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు హాజరయ్యారు. ఆయన ఆలయంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు గ్రామస్తులు తీర్థ ప్రసాదాలుఅ ందించి ఆశీర్వదించారు.

## ఆకట్టుకున్న నృత్యప్రదర్శన

శ్రీకాళహస్తి, జూలై 22 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కళారాధనలో ఆలయంలో వెలసిన నృత్యవేదికపై సత్యసాయి జిల్లాలోని మానసనృత్య కళాక్షేత్రం ధర్మవరంకు చెందిన చిన్నారులు నృత్యప్రదర్శనలు చేపట్టారు. ఈసందర్భంగా కళాకారులకు ఎఈఓ సతీష్‌మాలిక్, పర్యవేక్షకులు శ్రీహరి, సిబ్బంది దుర్గాప్రసాద్ మరియు స్థానిక వ్యాఖ్యాత పోలస్వామి స్వర్ణమూర్తి తదితరులు పాల్గొని సర్టిఫికెట్లు అందించారు.

## ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించుకోవాలి : సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :




నియోజకవర్గంలో బూత్‌లెవల్‌ఏజెంట్లు వారివారి పరిధిలోఉన్న ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించుకోవాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో బూత్‌లెవల్ ఏజెంట్లుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గరపడుతోందని ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, గురవారెడ్డి, దశరధాచారి, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ బిఎల్ఏలు పాల్గొన్నారు.

## తిరుపతి హోటల్స్ అసోసియేషన్‌చే...

మోహన్ కుమార్‌కు సన్మానం

తిరుపతి ప్రెస్‌క్లబ్, జూలై 23 ప్రభాతవార్త:



తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా మోహన్ కుమార్ రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక రామతులసి కళ్యాణ మండపంలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి హోటల్స్ అసోసియేషన్‌చే ఆయనకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా నేతలు చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హోటల్స్ అధినేత, ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిల్లీస్ అంజి, రెగాలియా హోటల్ అధినేత నితిన్, వికె. రెసిడెన్సీ అధినేత సూర్యప్రకాష్, టుక్ టుక్ వాలా అధినేత లోకేష్, టేబుల్ నైన్ అధినేత వైష్ణవ్ దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## కళాకారులచే కోనేటి సుబ్బరాజుకు ఘన సత్కారం

తిరుపతి ప్రెస్‌క్లబ్, జూలై 23 ప్రభాతవార్త:



టిటిడి ఏఈ, ఎస్వీ నాట్య కళాపరిషత్ కార్యదర్శి, దర్శకుడు, కళాకారుడు అయిన కోనేటి సుబ్బరాజుకు తాజాగా డాక్టరేట్ వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని తోటి కళాకారులు ఆదివారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్లో అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఇటీవల శ్రీకృష్ణదేవరాయల కళావైభవం అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించడంతో మైసూర్ యూనివర్సిటీ వారు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసి అభినందించింది. దీనికి గాను తోటి కళాకారులు ఆయనను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, ఆయన కళారంగంలో చేసిన సేవలను కొనియాడారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య

శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :




ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య అందుతుందని బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు వి.గోపాలస్వామి అన్నారు. బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండోసెమిస్టర్ పాఠ్యపుస్తకాలను అందించారు. ఈసందర్భంగా ఇన్‌ఛార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు పథకంలో భాగంగా కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా మార్చివేశారని, విద్యార్థులకు జగనన్న పౌష్టికాహారంలో భాగంగా రోజుకో కొత్తమెనుతో పాటు ప్రతిరోజు విద్యార్థినీ, విద్యార్థులకు కోడిగుడ్లు, చిక్కీలు అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతీ, దాము, వరలక్ష్మి, సుహాసిని, యోగానందం పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణిపూర్ హత్యాకాండ మోడీ పాపమే

-శ్రీకాళహస్తి ఫాస్టర్స్ అసోసియేషన్




శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :

మణిపూర్ రాష్ట్రంలో మైనార్టీలపై జరుగుతున్న హింస, హత్యాకాండ పాపం దేశప్రధాని నరేంద్రమోడీదేనని శ్రీకాళహస్తి ఫాస్టర్స్ అసోసియేషన్ నాయకులు దుయ్యబట్టారు. మతం ముసుగులో కొందరు హిందూత్వ వాదులు మైనార్టీ మహిళలను చెరబడుతున్న తీరు భరతజాతికే కళంకమని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ఫాస్టర్స్ అసోసియేషన్ నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్‌లో మణిపూర్ అల్లర్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు ఫాస్టర్ సుందరరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏళ్ళు గడిచిపోతున్నా మైనార్టీలకు ఇంకా స్వాతంత్రం రాలేదన్నారు. క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ మహిళలు ఇంకా స్వేచ్ఛగా వీధుల్లోకి వచ్చి తిరిగే పరిస్థితి రాలేదన్నారు. గత రెండు నెలలుగా మణిపూర్‌లో మైనార్టీ మహిళలపై హింసాత్మక ఘటనలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇకనైనా కేంద్రం స్పందించి మణిపూర్ అల్లర్లకు అడ్డుకట్ట వేసి మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఫాస్టర్లు జీవమణి, ఆంబ్రోస్, రవిడానియల్, రఘు, రాఫాయెల్, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతులకు సరుకులు పంపిణీ

శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :



గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రతిభావంతులకు సరుకులు పంపిణీ కార్యక్రమం సంస్థ అధ్యక్షులు మునీర్‌బాషా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయ వాయు వైమానిక దళం ఏయిర్ కమాండర్ శెట్టిపల్లి శ్రీనివాస్ (విశిష్ట సేవా మెడల్ గ్రహీత) పాల్గొని ప్రత్యేక ప్రభావంతులకు నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మన్ శెట్టిపల్లిసురేష్, శెట్టిపల్లిసుబ్రమణ్యం, శెట్టిపల్లిరాము, న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, కోళ్ళూరుహరనాధ్‌నాయుడు, రాజేశ్వరరావు, డిల్లీకుమార్, బాబాఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే విజయం సాధించవచ్చు

-ప్రముఖ మనస్తత్వవేత్త దొరైరాజ్

తొట్టంబేడు, జూలై 23 ప్రభాతవార్త :



జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే విజయం సాధించవచ్చని ప్రముఖ మానసికతత్వవేత్త దొరైరాజ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ సారధ్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ లలిత అధ్యక్షత వహించి అతిధులను ఆహ్వానించారు. ముఖ్యఅతిధులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రోస్టీల్ ఎజిఎంఓఎఫ్ హేమకుమార్‌లు విచ్చేశారు. ఈసందర్భంగా దొరైరాజ్ మాట్లాడుతూ తాను కూడా చిత్తూరు జిల్లా ఎస్‌ఆర్‌పురం అంకనపల్లి గ్రామంలో ఓసాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి చదువుకున్నానని గత 30 సంవత్సరాలుగా మానాభివృద్దిశాఖలోను, పలు సంస్థల్లో వివిధ హోదాలో పనిచేశానన్నారు. విద్యార్థినుల్లో నైపుణ్యాలను అలవరచుకోవాలన్నారు. లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతాయని అప్పుడో అత్మస్థైర్యంతో ముందుకెళ్ళాలన్నారు. అనంతరం దొరైరాజ్ రచించిన 'శిఖరాగ్రస్థాయికి చేరుకోవాలనుందా' అన్న విలువైన పుస్తకాలను విద్యార్థినులకు బహూకరించడంతో పాటు పాదరక్షలను అందించారు. కార్యక్రమంలో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ అధ్యక్షులు వి.హేమకుమార్, ఉపాధ్యక్షులు సాయికిరణ్, ట్రెజరర్ నారాయణ, వెంకటేశ్వరరావు, సభ్యులు శీను, కాంగ్రెస్, రమేష్, చంద్ర, అంజనయ్య, సురేష్, మోహన్ సిఆర్‌పి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఆరోగ్యశ్రీ పథకం పేషెంట్స్‌కు ఉచితంగా ఆపరేషన్లు

తిరుపతి టౌన్, జులై 23 ప్రభాతవార్త :

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ నందు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద అడ్మిషన్లు పొందిన పేషెంట్స్ అందరికీ త్వరత గతనే ఆపరేషన్స్‌ను ఉచితంగానే నిర్వహించడం జరుగుతుందని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్స్ యొక్క ఆరోగ్య భద్రతే ముఖ్య ఉద్దేశంగా తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వారు పరిగణలోకి తీసుకుని పేషెంట్స్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తొందరగా ఆపరేషన్లు చేయాలని నిర్ణయించడమైనది. అందువల్ల ఆరోగ్య శ్రీ పేషెంట్స్ ఎటువంటి ఆందోళన చెందకుండా ఈ సౌకర్యాన్ని పొందాలని కోరారు.

## రైల్వే భద్రత దళం-పర్యావరణ పరిరక్షణ

తిరుపతి కలెక్టరేట్, జులై 23 ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రైల్వే భద్రత దళం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. మధుసూధన్ తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి తిరుపతి వెస్ట్ ఆర్పిఎఫ్ బ్యారెక్స్ నందు ఆదివారం మొక్కలు నాటు కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడడంలో చెట్లు ఎంతో ప్రాముఖ్యతను పోషిస్తాయని తెలియజేసారు. భూమి ఉపరితలంపై వేడిని తగ్గించడానికి, భూసాంద్రతను పెంచడానికి చెట్లు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. ధ్వని, వాయు, ఇతర కాలుష్యాలను తగ్గించడంలో చెట్లు ముఖ్యపాత్రను పోషిస్తాయని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోవడానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి తమ వంతు కృషి చేయాలని కోరారు.

## పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయం

-జనసేన ఇన్‌చార్జి యుగందర్ పొన్నా

కార్వేటినగరం, జూలై 23 ప్రభాతవార్త:



జనసేనపార్టీ సిద్దాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి వారి మనసులో స్థానం సంపాదించి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయమని జిడినెల్లూరు జనసేనపార్టీ ఇన్‌చార్జి యుగందర్ పొన్నా అన్నారు. కార్వేటినగరం పంచాయితి పరిధిలోని తూర్పు అరుంధతివాడలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో జనంకోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించడం, ఆ సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులకు నివేదించడం, వినతిపత్రాలు సమర్పించి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వీరోచితమైన పోరాటం చేస్తుందని తెలిపారు. కార్వేటినగరం టౌన్‌కమిటీ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు శివప్రసాద్, ప్రధానకార్యదర్శి మహేంద్ర, మణి, కార్యదర్శిమీనా, మండల అధ్యక్షులు శోభన్‌బాబు, ఉపాధ్యక్షురాలు సెల్వి, జనసైనికులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఉత్తరా నక్షత్ర పూజలు

నగరి, జూలై 23 ప్రభాతవార్త:



పట్టణ పరిధి బైపాస్ కూడలిలోని ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు చేసి అర్చనలు చేయగా మధ్యాహ్నం అయ్యప్ప భజనలు, పూజలు చేశారు. భక్తులకు ఆలయంలో సహపంక్తి భోజనం పెట్టారు. ఈ పూజలకు శ్యామల, సుబ్రహ్మణ్యం, ప్రతిమ, వసంతమ్మ, తిరుమల ఉభయ దారులుగా వ్యవహరించారు.

## దేశమ్మ ఆలయంలో భక్తుల సందడి

నగరి, జూలై 23 ప్రభాతవార్త:



నేత్ర దేవత దేశమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. అమ్మవారికి ఆడి నెల పూజలు ప్రత్యేకం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బాలాలయంలో ఉంచిన అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి తీర్థాన్ని కళ్ళలో చల్లుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, ఈవో ముని కృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మునిలక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన గాలి భానుప్రకాష్

పుత్తూరురూరల్, జూలై 23 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు తల్లి గాలి మునిలక్ష్మమ్మ మృతి పట్ల నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ నివాళులర్పిం చారు. ఆయనవెంట పుత్తూరు మాజీ ఎంపీపీ గంజిమాధవయ్య, పుత్తూరు పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, టీఎన్‌టీయూసీ పార్లమెంట్ అధ్యక్షుడు మాధవనాయుడు, రాష్ట్ర టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ డి.జి.ధనపాల్, రాష్ట్ర ఐ టీడీపీ కో-ఆర్డినేటర్ గోపినాథ్, టీడీపీ నాయకులు కరుణ, పి.వెంకటేష్, ఎం.రమేష్, జి.మనోహర్, ఏ.రమేష్, హమీద్‌బాషా, పి.మోహన్, సోము, ఎం.ఈశ్వర్ యాదవ్, ఎన్.జయచంద్ర, ఉమాశంకర్‌రెడ్డి, రాజేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం ద్వారా మానసిక సమస్యలు నయం

పుత్తూరురూరల్, జూలై 23 ప్రభాతవార్త:



త్రినేత్ర పిరమిడ్ ధ్యానాలయంలో జరుగుతున్న ప్రతి ఆదివారం ఆత్మ జ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా వెస్ట్ గోదావరి నుంచి కె.అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మానవుల్లో చాలా మంది భయం, నిరాశ, ఒత్తిడి ఆందోళన, అభద్రత, ఏకాగ్రత లేమి, ఇలా ఎన్నో మానసికసమస్యలతో సతమతమవుతున్నారు. కార్యక్రమంలో సభ్యులు సుబ్రహ్మణ్యం, సుజాత, జయచంద్రరెడ్డి, మదన, బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని గెలుపుతోనే సమస్యలను పరిష్కారం : రిషితరెడ్డి

రేణిగుంట, జూలై 23 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీని గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితరెడ్డి కోరారు. ఇంటికి బొజ్జల కుటుంబంలో భాగంగా ఆదివారం మండలంలోని కరకంబాడిపంచాయతీ తారకరామానగర్ పలు వీధుల్లో టీడీపీ నేతలు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ గెలిస్తే చేయబోయే అభివృద్ధి పనులను వివరించారు. రిషితరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికి తిరిగిన వారిలో రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షులు ముని చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు, జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షులు మహబూబ్ బాషా, స్థానిక నేతలు బుజ్జినాయుడు, నగరి మునయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీనివాససేతు డెక్ స్లాట్ పనులు పరిశీలించిన కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జులై 23 ప్రభాతవార్త :



తిరుపతి శ్రీనివాస సేతు ప్రాజెక్టులో రైల్వే వంతెనపై నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనుల్లో భాగంగా డెక్ స్లాబ్ పనులను ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి ఆర్టిసి బస్టాండ్ సమీపా, రైల్వే ఓవర్ బ్రిడ్జిపై శ్రీనివాస సేతు పిల్లర్లపై గెడ్డర్లు అమర్చే పనులను గత వారమే పూర్తి చేయడం జరిగిందని, గెడ్డర్లపై డెక్ స్లాబ్ పనులు జరుగుతున్నాయని, డెక్ స్లాబ్ వేసిన అనంతరం దానిపై బిటి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. ఈ నెల చివరి కంతా అన్ని పనులు పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, పనులు ఎక్కడా ఆలస్యం కాకుండా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసమే పాదయాత్ర

**- బానిన సంకెళ్లు తెంచుకొని నాతో కలిసి రండి**
**- తడ నుంచి తుని పాదయాత్ర చేపట్టిన విజయకుమార్**

**తడ, జూలై 23 ప్రభాతవార్త :**
బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఐక్యత విజయరథం పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేపట్టినట్లు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా, కలెక్టర్‌గా గతంలో పనిచేసిన విజయ కుమార్ తడ నుంచి తుని వరకు ఆదివారం పాదయాత్రను ప్రారంభించారు. ఐక్యత విజయరథం ఆవిష్కార సభ పేరుతో తడ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పెద్దసంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్న ఈ సభలో విజయకుమార్ ప్రసంగించారు. తాను ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉన్నప్పుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మహిళాభివృద్ధికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు తీసుకొచ్చానని, మహిళలకు ఆసరా కల్పించి వారి అభివృద్ధికి సహాయపడినట్లు చెప్పారు. బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించి తడ వంటి మారుమూల ప్రాంతాలలోనూ సంక్షేమ కార్యక్రమాలను విరివిగా అమలు చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే తడ నుంచి



తాను పాదయాత్ర ప్రారంభించినట్లు విజయకుమార్ పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యాలతో పేదరికం నిర్మూలన అవుతుందని, వీటిని పూర్తిగా ఉచితంగా అందుకున్నప్పుడే పేద బడుగు, బలహీన వర్గాల వారు అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. మద్యం తాగడం వంటి మానసిక వ్యసనాల నుంచి బయటపడి తాము బాగుపడే విధానాలను బడుగు, బలహీన వర్గాల వారు ఆచరించాలన్నారు. బానిసత్వం నుంచి బయటపడి తనతో కలిసి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి చూపిస్తానని విజయకుమార్ చెప్పారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జైభీమ్ నినాదాలతో తన యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఐక్యత విజయపథం కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ చేసిన విజయశ్రీ, కర్నూలు జిల్లాకు చెందిన డాక్టర్ గోపీనాథ్, అంబేద్కర్ సేవాసమితికి చెందిన త్యాగరాజ్, జగద్ ప్రకాష్, కడియం సాంబశివుడు, శంకర్‌రావు, రాఘవ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బహిరంగ సభ అనంతరం జాతీయ రహదారిపై వీరి పాదయాత్ర కొనసాగింది.

## యువత క్రీడల్లో రాణించాలి: కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :**



యువత క్రీడల్లో రాణించాలని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్, బిజెపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌చార్జి కోలా ఆనంద్ పిలుపు నిచ్చారు. ఆదివారం శ్రీ విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో సూపర్8 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌ను సామాను శ్రీధర్‌రెడ్డి ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా వచ్చిన కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో చేయూత ఇస్తుందన్నారు. అంతేకాక నేడు ప్రతి ఒక్కరు ఉద్యోగవకాశాల కోసం చదువులు సాగిస్తున్నారని క్రీడల వల్ల కకూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఓ వైపు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు శారీరక, మానసిక, దేహాధారుద్యం వస్తుందన్నారు. శ్రీకాళహస్తి కళాకారులు, క్రీడాకారులకు నెలవు అన్నారు. నేడు శ్రీకాళహస్తిలో పలు సంస్థలు క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని కోలా ఆనంద్ వివరించారు. శ్రీధర్‌రెడ్డి ప్రతి ఏడాది క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని క్రీడాకారులకు తన చేతనైన సహాయం అందిస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో క్రీడాకారులున్నారనికానీ వారిని ప్రోత్సహించే వారు కొరవడ్డారన్నారు. కాబట్టి ఉడుతా భక్తిగా తాను ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అంతేకాక క్రీడాకారులకు చేయూత ఇవ్వటానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు.

## తాతయ్యగుంట గంగమ్మ దర్శనంతో ఉత్సాహం



**-కేంద్రమంత్రి పాటిల్**

**తిరుపతి, జులై 23ప్రభాతవార్త:**
తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకోవడంతో అమ్మవారి అనుగ్రహం లభించిందని, తన మనసు ఉత్సాహంగా ఉందని కేంద్ర పంచాయతిరాజ్‌శాఖ సహాయ మంత్రి కపిల్ మొరేశ్వర పాటిల్ తెలిపారు. ఆదివారంఉదయం అమ్మవారికి సారెను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. తిరుపతి బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాధరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, న్యాయవాది రాజశేఖర్, కవిత ఉన్నారు.

## రాయలసీమ రంగస్థలి చైర్మన్‌కు...అభినయ ఆర్ట్సు సన్మానం

**తిరుపతిప్రెస్‌క్లబ్, జూలై 23ప్రభాతవార్త:**



తిరుపతి మహతిలో అభినయ ఆర్ట్సు అకాడమీ హనుమఅవార్డ్సు సాంస్కృతిక నాటక పోటీలు ఆదివారంరాత్రి ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డిని అభినయ ఆర్ట్సు అధినేత బిఎన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు.

## గడప గడపలో సంక్షేమ సందడి

**-అడుగడుగునా చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ స్వాగతం**



**తిరుపతిరూరల్, జూలై22 ప్రభాతవార్త:**
జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంబరం కనిపిస్తోందని ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అన్నారు. గడప గడపకు ఆత్మీయ పలకరింపులో చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలకరింపుతో పాటు ఘన స్వాగతం లభించింది. శనివారం సప్తగిరి నగర్ పంచాయతీలో ఆమె పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడప సుభిక్షంగా ఉందనటానికి మహిళల కళ్ళలో కనిపిస్తున్న ఆనందమే అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.
సప్తగిరి నగర్ పంచాయతీలో ఉరవకాలువ నిర్మాణ పనులు జోరందుకోవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. వరద ప్రవాహం నుంచి తమకు ప్రమాదం తప్పించేందుకు ఉరవ కాలువ ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక ప్రజలు చెవిరెడ్డి లక్ష్మీకి వివరించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి నగర్ ఉప సర్పంచ్ వసంత అశోక్‌కుమార్‌రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నగర సంస్కృతి పరిరక్షణలో...

**ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు భాగస్వాములు కావాలి**
**-తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, జూలై 23 ప్రభాతవార్త:**



ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక తిరుపతి నగర సంస్కృతి పరిరక్షణలో 'ఛాంబర్ ఆఫ్ కామర్స్' సభ్యులందరూ భాగస్వాములు కావాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామతులసి కళ్యాణ మండపంలో 'తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్' నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మాజీ అధ్యక్షుడు మంజునాథ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు కేవలం వ్యాపారాలే కాకుండా, సామాజిక సేవలతో సమాజ హితం కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కోవిడ్ సమయంలో సైతం తమ పిలుపు మేరకు తాము ఉన్నామంటూ ముందుకొచ్చి పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. 200 ఏళ్ల పాటు మన దేశాన్ని పాలించి పీడించిన బ్రిటిష్ వారు సైతం గొప్ప రచయిత షేక్స్‌పియర్ జన్మించిన ఊరును కాపాడుకుంటున్నారని, ఇప్పటికీ ఆ ప్రాంతాన్ని రోజుకు 25 వేల మంది సందర్శించడం ద్వారా సుమారు 4 కోట్ల రూ॥ల ఆదాయం వస్తోందని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక భక్తితో పాటు సాంప్రదాయ సంస్కృతులకు ఆలవాలంగా నిలచిన తిరుపతి నగర ప్రతిష్టను కాపాడుకోవడం అందరి బాధ్యతన్నారు. అనంతరం ఆయన తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా మోహన్‌కుమార్ రాజు, కార్యదర్శిగా కె.వాసుదేవ్, కోశాధికారిగా ఎస్.అయ్యప్ప, గురప్పశెట్టిలతో పాటు సభ్యులుగా ఎన్నికయిన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నేతలు, ప్రజా సంఘాల నాయకులు నూతన కమిటీని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్, సిపిఎం నాయకుడు వందవాసి నాగరాజు, ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భాస్కర్‌రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కెవి.చౌదరి, ప్రతినిధులు ముత్తుకెట్టి రవి, మధు, చలమయ్య, శ్యామ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక లేజర్ ప్రోక్టాలజీ రోగుల పాలిట సంజీవని

**-డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం**

**తిరుపతి టౌన్, జులై 23 ప్రభాతవార్త :**




అత్యాధునిక లేజర్ టెక్నాలజీ అభివృద్ధితో ప్రోక్టాలజీ విభాగము కొత్త పుంతలు తొక్కుతున్నదని ప్రముఖ లేజర్ సర్జన్ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. కోలో రెక్టల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా వారు చెన్నైలో శని, ఆదివారము రెండు రోజులు సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. మొలలు, ఫిస్టులా, పిజ్జర్, సైనస్, వెరికోస్ వీన్స్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి అత్యాధునిక లేజర్ ద్వారా కోత కుట్లు రక్త నష్టము లేకుండా 12 గంటలలో నయముచేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అఖిల భారత మాజీ అధ్యక్షులు డాక్టర్ జయలాల్, దేశంలోని ప్రముఖ లేజర్ సర్జన్స్ పాల్గొన్నారు. ఇందులో లైవ్ డెమోన్స్ట్రేషన్, హాండ్స్ ఆన్‌ట్రెనింగ్ పద్ధతుల ద్వారా దేశ నలుమూలల నుంచి వచ్చిన సర్జన్సుకు లేజర్ సర్జరీల మెలుకవల శిక్షణ నిర్వహించారు.

## ప్రతి పుణ్యక్షేత్రానికి శ్రీకాళహస్తి నుంచి బస్సులు

**-ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి**

**శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి నుంచి ప్రతి పుణ్యక్షేత్రానికి బస్సులనునడుపుటకు ప్రభుత్వం నుంచి అనుమతి సాధిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీకాళహస్తి నుంచి నెల్లూరుకు నూతనంగా ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆయన ప్రారంభించారు. ఇక్కడ నుంచి విజయవాడ, తిరుచానూరు, మన్నవరం అలాగే తమిళనాడులోని పుణ్య క్షేత్రాలకు కకూడా బస్సులను నడుపుతామని ఎంఎల్ఏ వివరించారు. ఇక దేవస్థానంకు బ్యాటరీ బస్సుల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి సాధిస్తామని తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల కోసం బస్టాండు నుంచి ఏర్పాట్లు చేయాలని ఎంఎల్ఏ కోరారు. 1976 నుంచి శ్రీకాళహస్తిలో ఆర్‌టిసి బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. చెన్నై మహానగరంతో వ్యాపార లావాదేవిలు, ఉద్యోగ సంబంధాలున్నాయని అక్కడకు తమిళనాడు ఆర్‌టిసిలా ఎసి బస్సులను కూడా నడుపుటకు కార్పొరేషన్ అధికారులతో చర్చిస్తామన్నారు. భక్తులు, ప్రయాణీకుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఇక ఏ గ్రామానికి బస్సు కావాలన్నా తన ఫోన్ నెంబర్‌కు కాల్ చేస్తే బస్సు నడుపుతామని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. శ్రీకాళహస్తి నెల్లూరు బస్సులను ఎంఎల్ఏ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎసి రాయల్, కార్యదర్శి ఎంఎస్ మణి, సిసిఎస్ డెలికేట్ బాలాజి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకిరెడ్డి కోశాధికారి ఆర్ముగం, జోనల్ లీడర్ శ్యాం కుమార్, సూరిబాబు, ఎస్ ఎస్ బాషా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, తిరుపతి వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సిరాజ్‌బాషా, మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలు జయగోపాల్, మైనారిటి నాయకులు పఠాన్ ఫరీద్ పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## దిగువమాఘంలో వైభవంగా అర్జున తపస్సు

**తవణంపల్లె, జూలై 23 ప్రభాతవార్త:**



మండలంలోని దిగువమాఘం గ్రామంలో జరుగుతున్న మహాభారత యజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్జున తపస్సు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామంలోని బహుదానది ఒడ్డున వెలసిన ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో ధర్మకర్త ఆర్.ఉమాపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, గల్లా రామచంద్రనాయుడుల సహకారంతో గ్రామస్థులు ఈనెల 6 నుండి మహాభారత యజ్ఞం కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా మహాభారత యజ్ఞంలో అతి ముఖ్యమైన ఘట్టమైన అర్జునతపస్సు కార్యక్రమ ఁను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కురుక్షేత్ర యుద్దంలో కౌరవులతో యుద్ధం చేసేందుకు పాండవ మధ్యముడైన అర్జునుడు శ్రీకృష్ణుని సలహా మేరకు మహాశివుని ప్రసన్నం చేసుకుని పాశుపతాస్త్రం పొందడానికి తపస్సు చేసే ఘట్టం ఆధారంగా ఈఉత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ద్రౌపది అమ్మవారిని బహుదానదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుమారు 60 అడుగుల ఎత్తైన తపస్సుమాను వద్దకు తీసుకు వచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అర్జున వేషదారి పరమేశ్వ రుడిని ప్రార్థిస్తూ పద్యాలు పాడుతూ ఒక్కో మెట్టు ఎక్కారు. అనంతరం వెంట తీసుకెళ్ళి నిమ్మకాయలు, వీభూది పండ్లను భక్తులపైకి చల్లారు. వర్షపు చినుకులు పడుతున్నా లెక్కచేయకుండా ఈకార్యక్రమను తిలకించడానికి మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులతో బహుదానది కిక్కిరిసింది. ఈకార్యక్రమంలో నిర్వహకులు జ్యోతీశ్వరనాయుడు, మాజీ సర్పంచ్ కుమార్‌నాయుడు, రాజశేఖర్ నాయుడులతో పాటు వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## కుప్పంలో చంద్రమౌళి సేవలు మరువలేనివి

**- మున్సిపల్ ఛైర్మన్ డా॥సుధీర్**

**కుప్పం, జూలై 23 ప్రభాతవార్త :**



కుప్పం నియోజకవర్గంలో దివంగత వైకాపా ఇన్‌చార్జ్, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా॥కృష్ణ చంద్రమౌళి సేవలు మరువలేనివని కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ పార్టీ కార్యాలయంలో దివంగత డా॥ చంద్రమౌళి 69వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. గ్రామాల్లో వైకాపా జెండా రెపరెపలాడేలా ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. కుప్పంలో నిస్వార్థ రాజకీయాలకు ఆయన నాంది పలికారన్నారు. చంద్రమౌళి చొరవతోనే తాను రాజకీయాల్లో అడుగుపెట్టా నన్నారు. చంద్రమౌళిని కుప్పం ప్రజలు మరువరన్నారు. కార్యక్రమంలో నేతలు సర్దార్, నబీ, జయశంకర్, ఇంతియాజ్, కౌన్సిలర్లు మోహన్‌రాం, నాగరాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా రోల్ బాల్ అసోసియేషన్‌చే క్రీడలు ప్రారంభం

**తిరుపతి (క్రీడ), జులై 23 ప్రభాతవార్త :**



తిరుపతి శ్రీ శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న రోల్ బాల్ ఉమ్మడి చిత్తూరు జిల్లా టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడల్లో పాల్గొన్నారు. అండర్ 11, అండర్ 14, అబోవ్ 17 ఏజ్ గ్రూపుల్లో సుమారు 110 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన ఈ క్రీడల్లో పిల్లలు యొక్క నైపుణ్యతను చూసి 11 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తారు. అదే కాకుండా అండర్ 11 అండర్ 14 అబోవ్ 17 ఏజ్ గ్రూపులలో క్రీడాకారులు నైపుణ్యతను చూసి ప్రతి ఏజ్ గ్రూపులోను 11 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తారు. ఈ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 29,30 తేదీలలో గుంటూరులో బ్రహ్మానందం స్టేడియంలో జరగనున్న క్రీడల్లో పాల్గొంటారు. వివిధ క్యాటగిరిలో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రోల్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి. ప్రతాప్, చిత్తూరు జిల్లా రోల్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ విజి ప్రమ్ నాథ్, ఆంధ్రప్రదేశ్ రోల్ బాల్ సెక్రటరీ ఎ. అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ట్రెజరీ బి. కార్తీక్ రెడ్డి, విజయవాడ నుండి వచ్చిన అబ్జర్వర్ పి. ప్రసాద్, తదితర క్రీడాకారులు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

## డాక్టర్ సలహా మేరకు జాగ్రత్తలు పాటిస్తే...కీళ్ళ నొప్పు మాయం

**-100మందికి పైగా మోకాలు కీళ్ల మార్పిడి చేసిన రోగులకు క్రీడా పోటీలు**
**-ఆపరేషన్ తర్వాత మెరుగైన జీవన ప్రమాణాలకు అవకాశం**
**-ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి**

**తిరుపతి టౌన్, జులై 23 ప్రభాతవార్త :**



గత ఏడాది ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రిలో 1200 మంది రోగులకు పైగా ప్రముఖ మోకాలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి సమక్షంలో దాదాపు 100మందికి పైగా మోకాలు కీళ్ల మార్పిడి చేసిన రోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రోగులు ఆసుపత్రి ఆవరణలో పరుగులు తీశారు. అనంతరం డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 30 శాతం మంది మోకాళ్ళ నొప్పులతో బాధపడే వారే వస్తునారన్నారు. ఎక్కువ మంది 60కి పైబడిన వయసు వారే వస్తున్నప్పటికీ తక్కువ వయసు వారు కూడా ఎక్కువగానే వస్తున్నారన్నారు. నొప్పి వచ్చిన వారందరికీ ఆపరేషన్ అవసరం లేదని ఎవరైతే నొప్పి మూలంగా నిద్రపోలేక పోతారు. నొప్పి మాత్రలు వాడాల్సిన పరిస్థితి ఉంటుందో వాళ్లకి మాత్రమే ఆపరేషన్ అవసరం అన్నారు. మిగిలిన వారు డాక్టర్ సలహా మేరకు జాగ్రత్తలు పాటిస్తూ వ్యాయామం చేయడం ద్వారా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చునని తెలిపారు. మోకాలి కీలు మార్పిడి ఆపరేషన్ తర్వాత మెరుగైన జీవన ప్రమాణాలకు అవకాశానికి నిదర్శనంగా ఈ క్రీడా సమ్మేళనాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఇటువంటి సమ్మేళనాలు గతంలో కూడా నిర్వహించామని గత మూడు సంవత్సరాలుగా కోవిడ్ వలన నిర్వహించ లేకపోయామన్నారు. ఈ క్రీడా సమ్మేళనం వలన ప్రజల్లో మోకాలి కీళ్ళ మార్పిడి ఆపరేషన్ మీద ఉన్నటువంటి అపోహాలు అనుమానాలు తొలగిపోతాయని తెలియజేసారు. ఆపరేషన్ తర్వాత క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వలన ఎముకలు పల్చబడకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి వాటిని గురించి ఆయన అవగాహన కల్పించారు. ఆస్టర్ భారత దేశంలో సహా ఏడు దేశాల్లో 30 ఆసుపత్రులు 121 క్లినిక్లు 459 ఫార్మసీలు 19 ల్యాబ్లు 140 రోజుల అనుభవ కేంద్రాలు, ప్రస్తుతం ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో 3622 మంది వైద్యులు 8095 మంది నర్సులతో సహా 28400 మందికి పైగా అంకితభావంతో కూడిన సిబ్బందిని కలిగి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే దేశంలో 20014 ఫార్మసీలతో సహా ఆల్ఫాన్ రిటైర్డ్ ఫార్మసీ ప్రైవేట్ లిమిటెడ్ ఆస్టర్ నుండి బ్రాండ్ లైసెన్స్‌తో నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని సంతృప్తిని వ్యక్తం చేసారు. అనంతరం రోగులు పలువురితో వారి సంతోషాన్ని పంచుకున్నారు. క్రీడాపోటీల్లో ప్రతిభ చూపిన రోగులకు బహుమతులను డాక్టర్ సునంద కుమార్ రెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏవో తేజోవతి, మెడికల్ సూపరింటెండెంట్ ఎమ్మెస్ సుబ్రమణ్యన్, డాక్టర్ సునంద కుమార్ రెడ్డి సెక్రెటరీ క్రాంతి, బ్రాండింగ్ పని, ఆనంద్ కుమార్ రోగులు సహాయకులు బంధువులు డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శిక్షణతో జాతీయ స్థాయి సైనిక్, నవోదయల్లో ప్రవేశాలు

**తిరుపతి (క్రీడ), జులై 23 ప్రభాతవార్త :**
తిరుపతిలోని స్థానిక వరదరాజ నగర్‌లోని విశ్వం స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.యన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ నాణ్యమైన విద్య, గుణ నిర్మాణం, వ్యక్తిత్వంకు బెంచ్‌మార్క్ అని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తూ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నది జవహర్ నవోదయ విద్యాలయాలు అని సైనిక్ స్కూల్స్ మన దేశంలోని అత్యుత్తమ సైనిక్ అధికారులను తయారు చేయడమే కాకుండా, సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్, మర్చంట్ నేవీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇతర రంగాలలో గణనీయమైన విజయాన్ని సాధించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరానికి జాతీయ జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలోను తిరుపతి విశ్వం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు, ఆల్ ఇండియా 10వ ర్యాంకుతో పాటు 10 లోపు ఆరు ర్యాంకులు సాధించి సంచలన ఫలితాలు నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాణిపాకం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ తనకే కేటాయించాలి

**కాణిపాకం, జూలై 22 ప్రభాతవార్త:**
సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ పదవిని తనకు కేటాయించాలని అధికార వైకాపా నాయకుడు జయచంద్రారెడ్డి అలియాస్ చిన్నారెడ్డి ఆలయ ఉభయదారులు, గ్రామస్తులతో కలసి ఆదివారం జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పాలకమండలి పదవీకాలం వచ్చే అక్టోబర్2తో ముగియనుండడంతో ఆశావహులు ఛైర్మన్ పదవికోసం తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం పాలకమండలి ఛైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ప్రధాన అనుచరుడు అగరంపల్లె మోహన్‌రెడ్డి కొనసాగుతున్నారు. ఈయన పదవీకాలం అక్టోబర్ 2తో ముగియనుండడంతో ఛైర్మన్ పదవి కోసం ఆశావహులు గత కొద్ది రోజులుగా తమ తమ స్థాయితో తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రస్తుత ఛైర్మన్ మోహన్‌రెడ్డి తన పదవీ కాలాన్ని మరో రెండేళ్ళు పొడిగించుకోవాలని ప్రయత్నాలు సాగిస్తుండగా, ఈదఫా ఛైర్మన్



పదవిని ఎలాగైనా దక్కించు కోవాలని ఆలయ ఉభయదారుడు, అధికార వైకాపాకు చెందిన నాయకులు చిన్నారెడ్డి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన ఛైర్మన్ పదవి స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి సూచించిన వారికే దక్కే అవకాశాలు వుండడంతో వారిని ప్రసన్నం చేసుకోవడానికి వీరిరువురు తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న చిన్నారెడ్డి స్థానిక సర్పంచ్ కెవిఎస్.శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, పలువురు గ్రామస్థులు, ఆలయ ఉభయదారులను వెంట బెట్టుకుని గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే ఎంఎస్.బాబును కలసి ఆలయ ఛైర్మన్ పదవిని తనను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తన పదవీ కాలాన్ని మరో రెండేళ్ళు పొడిగిం చాలని ప్రస్తుత ఛైర్మన్ మోహన్‌రెడ్డి తన అనుచర వర్గంతో వెళ్ళి ఎమ్మెల్యే బాబును కలసి విజ్ఞప్తి చేశారు. ఈనేపథ్యంలో ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న చిన్నారెడ్డి స్థానిక సర్పంచ్ కెవిఎస్.శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ మాజీ ఛైర్మన్ ఎం.జగన్నాథరెడ్డి, వైకాపా నాయకులు పొలకల చిట్టిరెడ్డి, రవిచంద్రారెడ్డిలతో పాటు పలువురు గ్రామస్థులు, ఆలయ ఉభయదారులు జిల్లా మంత్రి పెద్దిరెడ్డిని ఆదివార ం ఆయన స్వగృహంలో కలసి తమకు ఛైర్మన్ పదవిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనితో ఆలయ పాలకమండలి ఏర్పాటు విషయం రసవత్తరంగా తయారైంది.